## హుజూర్‌నగర్ 19వ వార్డులో
# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**19వ వార్డులో నూతన బోరు నిర్మాణానికి శంకుస్థాపన**
**19 వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్**



**స్వర్ణసాగరం, హుజూర్‌నగర్ జూన్ / 01**

హుజూర్‌నగర్ పట్టణ ప్రజల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా సోమవారం పట్టణంలోని 19వ వార్డులో స్థానిక ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం నూతనంగా నిర్మించ తలపెట్టిన బోరుబావి నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులు అత్యంత వైభవంగా శంకుస్థాపన చేశారు.?ఈ సందర్భంగా 19 వార్డు కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ్ మరియు ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా 19వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తిందని,దీనివల్ల స్థానిక ప్రజలు,ముఖ్యంగా మహిళలు పడుతున్న ఇబ్బందులను తాము స్వయంగా గమనించామని తెలిపారు.ప్రజల నుంచి వచ్చిన వినతులను పురస్కరించుకుని, సమస్యకు తూతూమంత్రం పరిష్కారం కాకుండా, శాశ్వతంగా నీటి ఎద్దడిని నివారించాలనే దృఢ సంకల్పంతో ఈ నూతన బోరుబావి నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ రఫీ, మైనార్టీ నియోజకవర్గ ప్రెసిడెంట్ షేక్ సైదా, మాజీ కౌన్సిలర్ వల్లపు దాసు ఎల్లమ్మ, వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు అలీ,పొనుగుపాటి సత్యమయ్య, శాఖమూరి పవన్, మీరా పాషా, ఏడుకొండలు, పొన్నాల నాగేశ్వరరావు,రాము, ప్రేమానందం, పయ్యావుల మంగమ్మ, నాగుల్ మీరా, రఫీ, మారగాని శ్రీను, టీమ్ 19 సభ్యులు గోకి కార్ నర్సింగ్ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## "ఆర్‌టిసి అభివృద్ధి" కార్మిక శ్రేయస్సు" ప్రధాన లక్ష్యం

**"నీతి నిజాయితీలు" వ్యక్తి ఎదుగుదలకు దోహదపడుతాయి**
**ఆర్టీసీ ఎడిసి శశి కుమార్ ఉద్యోగ విరమణ సందర్భంగ**
**ఆర్ టి సి జోనల్ చైర్మన్ "సన్నపురెడ్డి"**
**వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు**





**నెల్లూరు స్వర్ణసాగరం జూన్ 1**

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అభివృద్ధి కార్మిక శ్రేయస్సు ప్రధాన లక్షమని నీతి నిజాయితీలు వ్యక్తిత్వాన్ని రుజువు చేస్తాయని ఏపీరాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జనహిత వాత్సల్య ఆవరణంలో నెల్లూరు ఆర్‌టిసి 2 డిపోలో ఏ డి సి వల్లూరు శశి కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని తన సందేశం అందించారు. ఆర్టీసీలో సంస్థ అభివృద్ధి కార్మిక సంక్షేమం ప్రధాన ధ్యేయంగా తాను పనిచేస్తున్నట్లు తెలిపారు. తాము రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ బిఎంఎస్ సంస్థ ఆలోచనలతో పనిచేస్తున్నామని తెలిపారు. ఉద్యోగులపై అనవసర వేధింపులు ఉండరాదని ప్రధాన అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. శశి కుమార్ కుటుంబంతో తనకు అత్యంత స్నేహ సంబంధాలు ఉన్నట్లు గుర్తు చేశారు. జనహిత వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు తన సందేశంలో ఆర్టీసీలో కొందరి ఉద్యోగుల అనుభవాలను వారి ప్రవర్తన తీరు ప్రధానంగా ఇక్కడ పనిచేసిన డిఎం సుధా పరిమళ పోకడను వివరించారు. ఈ సందర్భంగా శశి కుమార్ రాజేశ్వరి దంపతులను సన్మానించారు. సన్మాన గ్రహీత శశికుమార్ తన సందేశంలో ఆర్టీసీలో తాను ఎదుర్కొన్న అనుభవాలను వ్యక్తుల ప్రవర్తన తీరు వివరించారు. మొత్తం మీద ఆర్టీసీ సేవలను నిజాయితీతో పనిచేసిన అధికారులను ప్రశంసించారు బిఎం ఎస్ నేత హరిబాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కోడూరు సత్యం బాల సుబ్బారావు దుర్గాప్రసాద్ గురు ప్రసాద్ ఒంగోలు డిపో మేనేజర్ చంద్రశేఖర్ ఆర్టీసీ ఏవో నాగలక్ష్మి విశ్రాంత సూపర్నెంట్ భవానీ ప్రసాద్ జి.వి.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ నాగేశ్వరరావు ఆర్టిసి ప్రతినిధులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు విధిగా
## ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తెచ్చుకోవాలి డాక్టర్ లక్ష్మీనరసమ్మ

**ఐరాల, స్వర్ణ సాగరం జూన్ 1**



ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ జి.ఎస్ లక్ష్మీనరసమ్మ సోమవారం డిఐ ఎన్ సి డిజిటల్ నర్వ్ సెంటర్ అనే ప్రోగ్రాం ప్రతిష్టాత్మకంగా చిత్తూరు జిల్లా యందు ముఖ్యమంత్రి లాంచ్ చేశారని దాని గురించి ప్రతి ఒక్క ప్రాథమిక కేంద్రం నందు తెలపవలసిందిగా చేసిన ఆదేశాల మేరకు పిహెచ్సి పరిధిలో నిర్విరామంగా ఓ పి కి వచ్చిన ప్రతి ఒక్క పేషంట్ ఆధార్ కార్డు విత్ ఫోన్ నెంబర్ తీసుకురావాలని తెలియజేశారు, అభ ఐడి జనరేట్ చేసుకోవాలని దాని వలన వచ్చే కంటిన్యూవం ఆఫ్ హెల్త్ కేర్ అనే సదుపాయాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ స్వయంగా ప్రజలతో మాట్లాడి తెలపడం జరిగింది. సోమవారం అయినందున ఓపి రద్దీగా ఉన్న సరే డాక్టర్ సంజీవని టాటా ప్రాజెక్ట్ డి ఐ ఎన్ సి దాని యొక్క విశిష్టత అభా కార్డు తప్పనిసరిగా ఉండాలని లేనివారు తప్పనిసరిగా తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలను మరింత మెరుగ్గా వినియోగించుకోవడానికి డాక్టర్ వర్ధన ఆన్లైన్ అపాయింట్మెంట్ వంటి ఎన్నో కొత్త విషయాలు ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజలు వినియోగించుకోవచ్చును అని పలు లాభాలను ప్రజలకు వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పిసిసి కె అరుణ మరియు ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 5న శ్రీ గోపాలకృష్ణయ్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో
# ఉత్తమ విద్యార్థి అభినందన సభ

**"కాకాణి కంటికి""కనిపించని" అభివృద్ధిబహిరంగ చర్చకు "వెనకడుగు"**
**వరిగొండ పర్యటనలో ఎమ్మెల్యే సోమిరెడ్డి "విసుర్లు"**







**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం జూన్ 1**

మాజీ మంత్రి కాకాణి ంటికి అభివృద్ధి కనబడడం లేదని బహిరంగ చర్చకు పిలిస్తే వెనకడుగు వేశారని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై విసుర్లు విసిరారు.మండలంలోని వరిగొండ గ్రామంలో సోమవారంస్థానిక గిరిజన కాలనీలో ఎస్సీ ఎస్టీల ఎల్లపై ఉచితంగా సూర్యా ఘర్ యోజనలో భాగంగా రూ 1.03 కోట్లతో సోలార్ యూనిట్లుబిగింపు కార్యక్రమ ప్రారంభం అదే విధంగా పింఛన్లు రైతు పాస్ పుస్తకాల పంపిణీ జరిపారు స్థానిక నేత వరిగొండ గ్రామానికి కర్త కర్మ క్రియ విజయ డైరీ డైరెక్టర్ రాజకీయ చతురుడు శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితులు కోడూరు శ్రీనివాసుల రెడ్డి(చిన్న బాబిరెడ్డి) ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ప్రధానంగా మాట్లాడుతూ గిరిజన అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు సౌత్ ఇండియా కంపెనీ ద్వారా 145 అంగన్వాడీ కేంద్రాలకు రూ32 లక్షల విలువగల కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు అదే విధంగా పైనాపురంలో పాఠశాలకు పోవు బాలికలు దాదాపు మూడు కిలోమీటర్లు నడిచిపోవడం గమనించి సెల్ కంపెనీ ద్వారా వారికి సైకిళ్లను అందించినట్లు తెలిపారు. రూ 105 కోట్లతో నియోజకవర్గంలో త్రీఫేస్ విద్యుత్ లైనింగ్ చేపట్టినట్లు ఆ పనులు జరుగుతున్నట్లు వివరించారు. మాజీ మంత్రి కాకాణితోటపల్లి పరామర్శలో తనపై చేసిన ఆరోపణలను తిప్పి కొట్టారు.ఆ గ్రామంలో జరిగిన అభివృద్ధి తోటపల్లి గూడూరు మండలంలో జరుగుతున్న పనులు చేసిన పనులు గణాంకాలతో వివరించారు.మాజీ మంత్రి పాలనలో ఇరిగేషన్ పనులకు దొంగ బిల్లులు చేసుకుని రైతులను అన్యాయం చేశారని తాను అందుకు విరుద్ధమన్నారు. ఓవైపు పనులు కొనసాగుతుండగా అక్కడికి వెళ్లి రాద్ధాంతం చేయడం కాకాణి నైజం అన్నారు తమ కుటుంబం ఆస్తులనుపో గొట్టుకున్నదే తప్ప అక్రమార్జన తమ సిద్ధాంతం కాదన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిబొమ్మి సురేంద్ర జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కోణతం రఘు బాబు కోడూరు సాగునీటి సంఘం అధ్యక్షులు బాబు నాయుడు సోమిరెడ్డి రేవంత్ రెడ్డి కర్పూరం శ్రీనివాసుల రెడ్డిఏఎంసి డైరెక్టర్ సుష్మిత రెడ్డి వెంకన్నపాలెం సాగునీటి సంఘం అధ్యక్షులు చింత సీతారామయ్య సుమన్ ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు వరిగొండ మెడికల్ ఆఫీసర్ రాధిక ఆయా శాఖల అధికారులు స్థానిక నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# పది గ్రామాలకు అండగా నిలిచిన మునిరామయ్య సేవలు చిరస్మరణీయం

**తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విగ్రహాలు ప్రతిష్ఠించిన కుమారుడు.. వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..**







**పూతలపట్టు స్వర్ణ సాగరం జూన్ 01**

ఒక వ్యక్తి మరణించిన తర్వాత కూడా ఆయన పేరు ప్రజల నోట నిత్యం వినిపిస్తుంటే.. ఆయన చేసిన సేవలు కాలగర్భంలో కలిసిపోకుండా తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంటే అలాంటి వారిలో వేపనపల్లి గ్రామానికి చెందిన దివంగత వి.మునిరామయ్య ఒకరు. ఆయన మరణించి రెండేళ్లకు పైగా గడిచినా గ్రామ ప్రజల గుండెల్లో మాత్రం ఇప్పటికీ సజీవంగానే ఉన్నారు. ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన ఆయన సేవలను స్మరించుకుంటూ నేడు ఆయన జన్మదిన సందర్భంగా ఆయన విగ్రహానికి కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం వేపనపల్లి గ్రామానికి చెందిన మునిరామయ్య తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేశారు. గ్రామంతో పాటు చుట్టుపక్కల పది గ్రామాల ప్రజలకు ఆయన పెద్దరాయుడిగా మార్గదర్శిగా నిలిచారు. ఎవరికైనా బ్యాంకు రుణాల సమస్యలు వచ్చినా ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు నిలిచిపోయినా రెవెన్యూ,మండల కార్యాలయాలకు సంబంధించిన ఇబ్బందులు ఎదురైనా ముందుగా గుర్తొచ్చే పేరు మునిరామయ్యదే.

**సమస్య ఏదైనా.. పరిష్కారం చూపేవారు**

ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామి కావడం ఆయన జీవిత విధానంగా మలుచుకున్నారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ సమానంగా ఆదరించేవారు. గ్రామాల్లో ఎవరికి ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందించి సహాయం అందించేవారని గ్రామ పెద్దలు గుర్తు చేసుకున్నారు. అర్ధరాత్రి సమయంలో ఫోన్ చేసినా స్పందించి సమస్యకు పరిష్కారం చూపించే వ్యక్తిత్వం ఆయనదని చెబుతున్నారు.గ్రామ ప్రజల సంక్షేమమే తన బాధ్యతగా భావించిన మునిరామయ్య ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా కృషి చేశారు. ఎంతోమందికి రుణాలు మంజూరు చేయించడం, అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయించడం వంటి సేవలు అందించారు. దీంతో ఆయనపై ప్రజలకు ప్రత్యేకమైన అభిమానం ఏర్పడింది.

**సంక్రాంతి కానుకలతో ఆనందం పంచిన దాత**

సామాజిక సేవలోనూ మునిరామయ్య ప్రత్యేక ముద్ర వేశారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా సుమారు 500 మందికి పైగా పేద కుటుంబాలకు చీరలు, బహుమతి పెట్టెలు, క్యాలెండర్లు పంపిణీ చేసేవారు. పండుగ ఆనందం అందరి ఇళ్లలో ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహించేవారని గ్రామస్తులు తెలిపారు. ఆయన అందించిన సహాయం వల్ల అనేక కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకునేవని గుర్తు చేసుకున్నారు.

**న్యాయంగా తీర్పు చెప్పే పెద్దమనిషి**

గ్రామాల్లో తలెత్తే వివాదాల పరిష్కారంలో కూడా మునిరామయ్య కీలక పాత్ర పోషించేవారు. ఎలాంటి పక్షపాతం లేకుండా సమస్యలను విని అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపించేవారు. ఆయన చెప్పిన మాటకు ప్రత్యేక గౌరవం ఉండేదని, అనేక కుటుంబ వివాదాలు, భూవివాదాలు ఆయన చొరవతో సామరస్యంగా పరిష్కారమయ్యాయని గ్రామస్తులు పేర్కొన్నారు. అందుకే ఆయనను అందరూ ప్రేమగా 'పెద్దరాయుడు' అని పిలిచేవారని తెలిపారు.

**తల్లిదండ్రుల జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపిన కుమారుడు**

మునిరామయ్య చేసిన సేవలను, ఆయన జ్ఞాపకాలను తరతరాలకు తెలియజేయాలనే సంకల్పంతో ఆయన కుమారుడు(చంద్రమౌళి అడ్వకేట్) గ్రామంలో స్మారక మండపాన్ని నిర్మించారు. తండ్రితో పాటు తల్లి జ్ఞాపకార్థం అందమైన విగ్రహాలను ప్రతిష్ఠించి తల్లిదండ్రుల పట్ల తన ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఈ స్మారక చిహ్నం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, గ్రామస్తులు కలిసి నివాళులర్పిస్తూ ఆయన చేసిన సేవలను స్మరించుకుంటున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ మునిరామయ్య వంటి వ్యక్తులు సమాజానికి ఆదర్శమని, ఆయన సేవా భావం యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.నేడు మునిరామయ్య భౌతికంగా తమ మధ్య లేకపోయినా ఆయన చూపిన మానవత్వం, సేవా దృక్పథం, ప్రజల పట్ల ఉన్న ప్రేమాభిమానాలు ఎప్పటికీ మరువలేనివని గ్రామ ప్రజలు భావోద్వేగంతో పేర్కొన్నారు. మంచి మనసుతో చేసిన సేవలు ఎన్నటికీ చరిత్రలో నిలిచిపోతాయని, మునిరామయ్య జీవితం అందుకు నిదర్శనమని కొనియాడారు.

## గత స్థానిక ఎన్నికలే... రాబోయే స్థానిక ఎన్నికలకు నిదర్శనం కాబోతుంది – ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్

**- రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో పయనిస్తుంటే.. వాటిని స్థానికంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమవుతున్నాం - ఎంపీ దగ్గు మళ్ల ప్రసాద్ రావు**







**శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: మే 31:**

వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థానిక ఎన్నికల్లో ఎక్కడా ఏకగ్రీవం జరగడానికి అవకాశం లేదని, తన ఇన్చార్జిలతో కుండ బద్దలు కొట్టడం జరిగిందన్నారు. అలాగే వైసిపి పాలనలో జరిగిన స్థానిక ఎన్నికల్లో ఎన్నికల్లో 100% స్ట్రైక్ రేటుతో ఏకగ్రీవాలు జరగడం జరిగిందని, ప్రస్తుతం వాటి స్థానంలో నూటికి నూరు శాతం కూటమి అభ్యర్థులకు విజయం సాధించడానికి, వైసిపి పన్నిన పన్నాగమే తను చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ కుండబద్దలు కొట్టారు. ఆదివారం మండలంలోని కొత్తపల్లి మెట్ట కేంద్రంలో కొత్తపల్లి పంచాయతీకి సంబంధి చిన, ఉచిత మార్కెట్ కేంద్రాన్ని రైతులకు అంకితం చేసే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఇటీవల కాలంలో రైతులు పండించే పంటలకు గిట్టు బాటు ఇతర లేక, వాటిని అమ్ముకోవడానికి శిస్తు కట్టే విధానం తో చాలా నష్టపోతుండడాన్ని తానుగ్రహించాలని, అందుకే ఇప్పుడు మార్కెట్ కట్టే శిస్తును వేలం ద్వారా టిడిపి నాయ కుడు సూరి రెడ్డి పంచాయతీకి రూ:16 లక్షల పైగా చెల్లిం చడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో భారీగా సంక్షేమ పథకాల అమలు చేయడమే కాకుండా, అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని నిలబడడం జరుగుతుందన్నారు. రానున్న 29- 34 ఎన్నికల్లో కూడా చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు.

**సంక్షేమం,అభివృద్ధి రాష్ట్రంలో అమలు చేస్తుంటే.. స్థానిక ప్రచారంలో విఫలమవుతున్నాం - ఎంపీ దగ్గు మళ్ల ప్రసాద్ రావు**

సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో గడచిన రెండేళ్ల పాలనలో సంక్షేమం అభివృద్ధిలో దూసుకుపోతుందని, అభివృద్ధిని ప్రచార చేయడంలో స్థానికంగా వాటిని ప్రచార చేయడంలో మనం విఫలమవుతున్నామని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు అభివృద్ధి పనుల్లో ఉండడానికి దూసుకుపోవడానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అభయమిచ్చారు. ప్రతి పనికి స్థానిక ఎస్టిమేషన్ తో పాటు సర్టిఫికెట్లు పొందుపరిస్తే వాటి అమలుకు నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఎమ్ ఎస్ ఎం ఈ, డైరీ ఫార్మ్ యూనిట్లు బోలెడన్ని ఉన్నాయని , వాటి అమలు కు దరఖాస్తులు రావటం లేదన్నారు. అలాగే రైతుల అవసరార్థం మార్కెట్ యార్డ్, దళితుల ఆరాధ్య దైవం అంబేద్కర్ భవనంకు నిధులు కేటాయించడానికి సహకరిస్తన న్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దేశంలో ఏ రాష్ట్రం లో జరగలేదని, నిత్యం ప్రజల సంక్షేమ అభివృద్యే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు పనిచేయడం హర్షించ దగ్గ విషయం అన్నారు. ఇటీవల నూటికి నూరు శాతం మెగా డిఎస్సి ని పూర్తి చేయడం జరిగింది అన్నారు. మెగా డీఎస్సీలో అవినీతి జరిగిందని వైఎస్ఆర్సిపి ఆరోపించడం జరుగుతుందన్నారు. ఇలాంటి వాటిని తిప్పి కొట్టడంలో కూటమి నాయకులు ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉచిత మార్కెట్ యార్డ్ దాత సూరిరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వా హక కార్యదర్శి చిట్టిబాబు నాయుడు, మార్కెటింగ్ చైర్మన్ జయంతి గుండయ్య, జనసేన కన్వీనర్ పొన్న యుగంధర్, బిజెపి సీనియర్ నేత రాజేంద్రన్, ఇంకా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో
## ప్రజా సమస్యల పరిష్కార వేదిక – 8 అర్జీల స్వీకరణ

**నిర్ణీత గడువులోగా సమస్యల పరిష్కారానికి చర్యలు - తహసిల్దార్ నాగరాజు**



**కొయ్యలగూడెం, స్వర్ణసాగరం**

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 8 అర్జీలను స్వీకరించినట్లు తహసిల్దార్ నాగరాజు తెలిపారు. అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ వేదికను నిర్వహిస్తున్నామని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్‌కుమార్,తహసిల్దార్‌కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ
## సమావేశంలో మద్దిపాటి వెంకటరాజు



**గోపాలపురం స్వర్ణసాగరం**

ప్రకాశరావుపాలెం కార్యాలయంలో నిర్వహించిన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరపల్లి మండలంలోని ప్రతి గ్రామం నుండి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశంలో పాల్గొని పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, గ్రామ స్థాయి అభివృద్ధి మరియు భవిష్యత్ కార్యాచరణపై ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు.పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే వెన్నెముక అని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త ప్రజలకు మరింత చేరువై ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## మలేరియా రహిత సమాజమే లక్ష్యం

**- డాక్టర్ సయ్యద్ మోహసిన్ సుల్తానా**



**మనుబోలు, స్వర్ణసాగరం:**

మలేరియా వ్యాధిని అదుపులోకి తెచ్చేందుకు, 2030 నాటికి దేశంలో మలేరియా రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో ఆరోగ్య శాఖ వినూత్న కార్యక్రమాలను చేపట్టింది. వర్షాకాలం రాకముందు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా జూన్ 1 నుండి జూన్ 30 వరకు 'మలేరియా నివారణ మాసోత్సవాలు' నిర్వహిస్తున్నట్లు మనుబోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి సయ్యద్ మోహసిన్ సుల్తానా సోమవారం తెలిపారు. ఈ మాసోత్సవాల్లో భాగంగా దోమల నివారణ, మలేరియా వ్యాప్తిని అరికట్టడంపై విస్తృత అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు కీలక సూచనలు చేశారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం మరియు పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. దోమతెరలను తప్పనిసరిగా వాడాలని, అలాగే బయటకు వెళ్లే సమయంలో 'డీట్' వంటి క్రీములను అప్లై చేసుకోవడం వల్ల దోమకాటు నుండి రక్షణ పొందవచ్చు. కిటికీలకు నెట్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా దోమలు ఇంట్లోకి రాకుండా అడ్డుకోవచ్చు. మలేరియా అనేది ఒక పరాన్నజీవి వల్ల వచ్చే వ్యాధి అని, జ్వరం, ఒణుకు దీని ప్రధాన లక్షణాలని డాక్టర్ తెలిపారు. ఈ మాసోత్సవాల్లో భాగంగా ప్రతి ఆరోగ్య కేంద్రంలోనూ జ్వరం ఉన్నవారికి 'బ్లడ్ సిమినార్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మలేరియా సోకినట్లు గుర్తిస్తే, వ్యాధి తీవ్రతను బట్టి వెంటనే చికిత్స అందిస్తున్నామని, ప్రారంభ దశలోనే గుర్తించడం వల్ల వ్యాధిని త్వరగా నయం చేయవచ్చని ఆమె వివరించారు. ఈ ఏడాది 'మలేరియా రహిత భారతం' దిశగా Driven to End Malaria, Now We Can, Now ఔవ వీబర్" అనే నినాదంతో ఈ అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని వైద్య అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజయ్య జయ జయలక్ష్మి,ఎ. వి రమణయ్య పద్మజాకుమారి, వనజ, ఎ.రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నేత శేషమనాయుడును పరామర్శ

**స్వర్ణసాగరం ఏర్పేడు :**



ఏర్పేడు మండలం పంగూరు పంచాయతీకి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు శేషమ నాయుడు ఇటీవల మోకాళ్ల శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనను ఇంటి వద్దకు వెళ్లి ఏర్పేడు మండల టీడీపీ అధ్యక్షుడు పేరం నాగరాజ నాయుడు పరామర్శించారు. ఈ సందర్భంగా శేషమనాయుడు ఆరోగ్య పరిస్థి తిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీకి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడుతూ ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో గుణా యాదవ్, కేక్ రమణ, రాచాటి సుబ్రమణ్యం, వై. మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైక్‌లు ఢీ - ఒకరు మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు







**పెళ్లకూరు, స్వర్ణ సాగరం జూన్ 1.**

71వ జాతీయ రహదారిపై కొత్తూరు గ్రామం వద్ద సోమవారం రెండు మోటార్ బైకులు ఎదురెదురుగా ఢీకొనండి ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయినాయి. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, రాంగ్ రూట్ ప్రయాణం ప్రమాదాలకు కారణాలుగా ఉన్నాయి. ఈ క్రమంలోని సోమవారం ఉదయం పెళ్లకూరు మండల పరిధిలో కొత్తూరు గిరిజన కాలనీ సమీపంలో స్కూటీ వాహనం, పల్సర్ బైక్ ఎదురు ఎదురుగా ఢీ కున్నాయి. కోట మండలం, గూడలి గ్రామానికి చెందిన గుంటక వెంకటేష్(45) భార్య గౌరమ్మ(37) ఇద్దరు స్వగ్రామం నుండి తిరుపతికి వెళుతున్నారు. మార్గ మధ్యలో కొత్తూరు గిరిజన కాలనీ సమీపన తొట్టెంబేడు మండలం, లింగమనాయుడుపల్లి గ్రామానికి చెందిన హరి పల్సర్ బైక్ లో రాంగ్ రూట్లో ప్రయాణించి స్కూటీని బలంగా ఢీకొట్టడంతో వెంకటేష్ కు తలపై తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య గౌరమ్మ, లింగమ నాయుడు పల్లి గ్రామానికి చెందిన హరి ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నాయుడుపేటకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం కాళహస్తిలోని ఎంజెఎం ప్రైవేటు వైద్యశాలకు తరలించడం జరిగింది. మృతి చెందిన వెంకటేష్‌ను శవ పంచనామా నిమిత్తం నాయుడుపేట సి హెచ్ సి కి తరలించారు. ఈ ప్రమాద సంఘటనపై పెళ్లకూరు ఎస్సై ఆదిలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు వచ్చేయనున్నట్లు తెలిపారు.

## మనుబోలులో 'గ్రీవెన్స్ డే
## అధికారుల వద్ద ప్రజా సమస్యలు



**మనుబోలు, స్వర్ణసాగరం :**

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల దినోత్సవం' (గ్రీవెన్స్ డే) కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. తమ సమస్యల పరిష్కారం కోసం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తరలివచ్చి, అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. భూముల పాస్ పుస్తకాల్లో పేర్ల సవరణ, సరిహద్దు వివాదాలు, భూముల కొలతలకు సంబంధించిన విజ్ఞప్తులు నమోదయ్యాయి. పెన్షన్ల మంజూరు, రేషన్ కార్డుల దరఖాస్తులు, ఇతర ప్రభుత్వ పథకాల కోసం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ సిమెంట్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి స్థానిక ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఇ.రమాదేవి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రతి వారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటమే తమ ప్రాధాన్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ టి.ప్రదీప్, ఎంపీడీవో జలజాక్షి, ఎంఈఓ నరేష్, ఏపిఎం వనజాక్షి మండల స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో మరణించిన
### ఓలేటి ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బొబ్బేపల్లి



**వెంకటాచలం స్వర్ణసాగరం జూన్ 1**

సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు మరియు ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు సర్వేపల్లి నియోజకవర్గం లోని మనుబోలు మండలం మనుబోలు గ్రామపంచాయతీ నందు ఓలేటి ప్రసాద్ మెగా కుటుంబానికి వీరాభిమాని అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని జనసేన పార్టీ నుంచి తెలియజేయడం తోపాటు కొంత ఆర్థిక సహాయం కూడా అందించడం జరిగింది . ప్రసాద్ సతీమణి సొంత ఇల్లు కూడా లేదనేటువంటి విషయం మా దృష్టికి తీసుకురావడంతో పాటు బాడుగ ఇంట్లో ఉంటున్నాం ఆర్థిక ఇబ్బందితో నలిగిపోతున్నాం అనేటువంటి విషయాన్ని వారు తెలియజేశారు స్థానికంగా ఉన్న జనసైనికులకి ఇంటి బాడుగ విషయం అందరూ కలిసికట్టుగా అండగా ఉండమని చెప్పి చెప్పడం తోపాటు ప్రభుత్వపరంగా సొంత ఇంటిని ఏర్పాటు చేసేదానికి మా వంతు మేము కృషి చేస్తామని చెప్పి ఆ కుటుంబానికి భరోసానివ్వడం జరిగింది. సర్వేపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ కోసం జండా పట్టుకొని గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేసే ప్రతి కుటుంబానికి కూడా సభ్యత్వం ఉండి పార్టీ పరంగా కార్యక్రమాల్లో పాల్గొనే వారికి ఎప్పుడూ కూడా అండగా ఉంటామని చెప్పి మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో వెంకటాచల మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, స్థానికులు పెనుబాక మహేష్ జాకీర్ మండల ప్రధాన కార్యదర్శి శివరాత్రి సందీప్ ,సురేష్, పవన్, కాగితాల్పూర్ మహేష్, పోలయ్య, సీనయ్య ,కోటి, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకులు ద్వారా కొత్త పెన్షన్ లు అందజేత

**సరిపల్లి స్వర్ణసాగరం**



సరిపల్లి గ్రామస్తులు సింగూలూరి సూర్యాకాంతశీ కొత్త వచ్చిన సందర్భంగా కొయ్యలగూడెం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు తోట రవి మాజీ సర్పంచ్ తాడేపల్లి గోపి.సచివాలయం సిబ్బంది మరియు కూటమి నాయకులు ద్వారా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సరిపల్లి కూటమి నాయకులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కంకిపాడు బాబురావు, అంకేం రాంబాబు, తాడేపల్లి తాతాజీ, కసిరెడ్డి రాజేష్.దెయ్యం నాగు, ఒరింకల కృష్ణ, వామిశెట్టి శ్రీను, ఎర్రంశెట్టి నరసింహమూర్తి, లక్షణరావు, బాలు, జనసేన నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణ పేద పిల్లలు.. క్రీడల్లో రాణిస్తే..

**ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందవచ్చు..**

**-వైఎస్సార్సీపీ సమన్వయకర్త కృపా లక్ష్మి**



**శ్రీరంగారాజపురం, స్వర్ణ సాగరం: మే 31:**

గ్రామీణ ప్రాంతంలోని పేద పిల్లలు, విద్యతోపాటు క్రీడలను వంట పట్టించుకుని ముందుకు సాగితే, ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడానికి అవకాశం ఏర్పడుతుంది వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త కృపాలక్ష్మి తెలిపారు. ఆదివారం మండలంలోని వేణుగోపాలపురం పంచాయతీ, చిన్న బాపనపల్లి గ్రామంలో ఆర్గనైజర్ మైకేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంటుకు నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నని బహుమతుల ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న న్నారు. ఈ సందర్భంగా సమన్వయకర్త కృపా లక్ష్మి మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి టోర్నమెంట్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. దేశానికి మంచి క్రీడాకారులుగా ఎదగడానికి ఇలాంటి క్రీడ టోర్నమెంటులతో సాధ్యమవుతుందని ఆమె అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని.. ప్రతి ఆట గెలుపు ఓటమిలతో కూడి ఉంటుందన్నారు. ప్రతి ఓటమి క్రీడల్లో భాగమేనని, తను ఓటమిని ఒక స్ఫూర్తితో ఆహ్వాదించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతంలో దాగి ఉన్న క్రీడలను వెలికి తీయడానికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను గుర్తించడంలో విఫలమైందన్నారు. భవిష్యత్తులో ప్రతి గ్రామంలో నైపుణ్యంగల క్రీడాకారులు గుర్తించే లక్ష్యంగా రానున్న జగనన్న ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె సూచించారు. నేటి గ్రామీణ క్రీడాకారులే రేపటి దేశ భవిష్యత్తు క్రీడాకారులు అని అన్నారు. వాలీబాల్ టోర్నమెంటులో గెలుపొందన చిత్తూరు జట్టుకు 10,000 నగదు, ఎవరన్నారుగా నిలిచిన ఎస్ ఎస్ కొండ జట్టుకు 5000 రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగింది. విజేత, రన్నర్ అవారును అందించి దుస్తాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గురవారెడ్డి, మండల అధ్యక్షులు మణి, ఎంపీపీ సరిత జనార్ధన్, జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సామ్రాజ్, మాజీ సర్పంచులు రఘునాథరెడ్డి, రామనాథరెడ్డి, ఆర్గనైజర్ మైకేల్, నాయకులు చంద్రారెడ్డి, అశోక్ రెడ్డి, సుధాకర్, యుగంధర్ రెడ్డి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే
## మలేరియాను అంతం చేయొచ్చు



**పూతలపట్టు స్వర్ణసాగరం జూన్ 1**

మలేరియా వ్యతిరేక మాసోత్సవం జూన్ 1 నుండి 30 వరకు నిర్వహించాలని పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణపేట అగ్రహారంలో ఫ్యామిలీ డాక్టర్ పోగ్రామ్‌లో పాలగ్నోని ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియాను అంతం సేయవొచ్చా అనితెలిపారు వర్షకాలం ప్రారంభం అయ్యే ఈ సమయం లో దోమలు పెరుగు దల ఎక్కువగా ఉండడంవల్ల మలేరియా డేంగు చికెన్ గున్య వంటి కిటక జనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ మాసం పత్యేకత అని తెలిపారు మలేరియా ఆడ అనాఫిలిస్ దోమ కాటు వల్ల వ్యాపిస్తుందని తెలిపారు మలేరియా లక్షణాలు జ్వరం వణుకు తలనొప్పి చెమట పట్టడం నీరసం వంటి లక్షణాలు ఉంటాయన్నారు మలేరియా నివారణకు తీసుకోవలసిన చర్యలు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం నీరు నిల్వ లేకుండా సుసుకోవడం నీటి డ్రమ్ములపై ట్యాంకులపై మూతలు పెట్టుకోవడం రాత్రి సమయంలో దోమతెరాలు వాడడం కిటకిలకు మెస్‌లు పెట్టుకోవడం వల్ల మలేరియా ను నివారించావొచ్చు అని తెలిపారు ఒకవేళ జ్వరం వస్తే ఆశ కార్యకర్త ను ఆరోగ్య కార్యకర్త ను సంప్రదించి రక్త పరీక్ష సేయించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వెళ్లి చికిత్స తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి సుస్మిత ఆశలు సుజన అమ్ములపాల్గన్నా

చదవండి.. చదివించండి
స్వర్ణసాగరం దినపత్రిక

# తల్లిదండ్రుల సేవే పరమ ధర్మం: డి.వి. రమణ



**స్వర్ణసాగరం తిరుపతి రూరల్ :**
ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పీపుల్స్ ఫోరం ఆఫ్ ఇండియా, నేషనల్ భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యంలో తిరుపతిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి పీపుల్స్ ఫోరం ఆఫ్ ఇండియా ఆల్ ఇండియా సెక్రటరీ డి.వి. రమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించి నూతన వస్త్రాలను బహుకరించి ఘనంగా సత్కరించారు.అనంతరం డి.వి. రమణ మాట్లాడుతూ తల్లిదండ్రులే మన తొలి గురువులు, ప్రత్యక్ష దైవాలు అని పేర్కొన్నారు. నిస్వార్థ ప్రేమకు ప్రతిరూపమైన తల్లిదండ్రులను జీవితాంతం గౌరవించి, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నేటి సమాజంలో కొందరు తమ తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో చేర్పించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మనకు జన్మనిచ్చి, పెంచి, ప్రయోజకులుగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో అండగా నిలవాలని పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, మానవతా విలువలను పరిరక్షిస్తూ దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో తల్లిదండ్రులను సమావేశపరిచి పాదపూజ నిర్వహించి నూతన వస్త్రాలు అందజేశారు. అనంతరం పాల్గొన్న వారందరితో ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. “మనం భారతీయులం.. మన ప్రత్యక్ష దైవాలైన తల్లిదండ్రులను గౌరవిస్తాం, పూజిస్తాం. భారతీయుల హక్కులు, అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తాం. భారతదేశ సంప్రదాయాలు, సంస్కృతిని గౌరవించి ఆచరి స్తాం. ప్రపంచానికి భారతీయులమంతా ఆదర్శంగా నిలుద్దాం” అని దైవ సాక్షిగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం భక్తి, గౌరవం, భారతీయ విలువలకు ప్రతీకగా నిలిచింది.

# తండ్రి ఆశయాలనే ఊపిరిగా.. అనునిత్యం ప్రజలకు సేవ

**బోర్ వెల్ మినీ వాటర్ ట్యాంక్ ప్రారంభ.. ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి గంగాధర్**



**స్వర్ణసాగరం డోర్నకల్ జూన్ 01**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామ క్రాస్ రోడ్డులోని గంగమ్మ తల్లి ఆలయం వద్ద దివంగత నేత తాళ్లురి బాబు ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం బోర్ వెల్, మరియు మినీ వాటర్ ట్యాంక్ ను ట్రస్ట్ చైర్మన్ తాళ్ళూరి గంగాధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తాళ్ళూరి గంగాధర్ మాట్లాడుతూ, తమ తండ్రి తాళ్ళూరి బాబు ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.వేసవి కాలంలో తాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో బోర్‌వెల్, మరియు వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్య, వైద్యం, ఉచిత తాగునీరు, తదితర సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు ట్రస్ట్ కృషి చేస్తుందని తెలిపారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాళ్లూరి రామయ్య. నూన్న రమణ. పోటు కుటుంబరావు. చిలుకొడు సర్పంచ్ రాయల్ వెంకటేశ్వర్లు. ఎల్లావుల హరికృష్ణ.రామారావు. యడమకంటి రవి. అభి. మూగల నరేష్. మహేష్ .స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో చలో ఒంగోలు



**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 01**
వైఎస్సార్సీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఋజ పరీక్షల నిర్వహణ - అభ్యర్థుల ఎంపికలో అనేక అవకతవకలకు పాల్పడిన అంశాలు పై నిరసనగా ఈ సోమవారం ఒంగోలులో నిర్వహించనున్న శాంతియుత నిరసన ర్యాలీలో పాల్గొనేందుకు వైఎస్సార్సీపీ కనిగిరి నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు వాకమల్ల రాజశేఖర్ రెడ్డి మరియు ఆరు మండలాల యువజన అధ్యక్షులు ఆధ్వర్యంలో యువజన కమిటీ సభ్యులు ఒంగోలు బయలుదేరి వెళ్లారు. ముందుగా కనిగిరి చెక్ పోస్ట్ వద్ద ఉన్న దివంగత మహానేత, మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హౌసింగ్ కార్యాలయానికి తాళం.. లబ్ధిదారులకు తప్పని తిప్పలు!

**వారాల తరబడి తిరుగుతున్నా కనిపించని హౌసింగ్ ఇన్‌చార్జి ఏఈ**
**ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేచిచూసినా కార్యాలయం మూసివేతే ఫోన్ చేస్తే స్పందన కరువు..**
**“పింఛన్ల పంపిణీలో ఉన్నాం” అంటూ అధికారుల వివరణ**




**స్వర్ణసాగరం - తొట్టంబేడు**
ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో హౌసింగ్ పథకాలను అమలు చేస్తుంటే, వాటిని అమలు చేయాల్సిన అధికారుల నిర్లక్ష్యం కారణంగా లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తొట్టంబేడు మండల హౌసింగ్ కార్యాలయం పరిస్థితి ప్రస్తుతం ఇదే తరహాలో ఉందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హౌసింగ్ ఇంటి కోసం దరఖాస్తులు, బిల్లులు, సాంకేతిక అనుమతులు, ఇతర సమస్యల పరి ష్కారం కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు గంటల తరబడి ఎదురు చూసినా అధికారులు అందుబాటులో లేకపోవడంతో నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొన్నట్లు చెబుతున్నారు. “కార్యాలయం ఉందా? లేక కేవలం బోర్డు మాత్రమే ఉందా?” అని పలువురు లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల మండలంలోని ఓ సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వంశికి హౌసింగ్ ఇన్‌చార్జి ఏఈ బాధ్యతలు అప్పగించి నట్లు సమాచారం. అయితే బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కార్యాలయ నిర్వహణపై అనేక ప్రశ్నలు తలెత్తు తున్నాయని స్థానికులు చెబుతున్నారు. విధులకు సకా లంలో హాజరుకావడం లేదని, కార్యాలయం తరచూ మూసి ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తున్నారు.



**ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎదురుచూపులే**
సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా అన్ని శాఖల అధికారులు కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారనే ఆశతో పలువురు లబ్ధిదారులు హౌసింగ్ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే మధ్యాహ్నం 12.45 గంటల వరకు వేచి చూసినా కార్యాలయం తెరవకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. కొందరు మహిళలు, వృద్ధులు సైతం నిలబడి అధికారుల కోసం ఎదురుచూసినట్లు తెలిపారు.

**ఫోన్ చేసినా స్పందన కరువు**
అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందన లభించడం లేదని పలువురు లబ్ధిదారులు ఆరోపించారు. అయితే ఈ విషయమై సంబంధిత అధికారిని సంప్రదించగా, ప్రస్తుతం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉన్నామని, అందువల్ల కార్యాలయంలో లేమని వివరణ ఇచ్చినట్లు తెలిసింది. అయితే గ్రీవెన్స్ డే రోజున కూడా కార్యాలయం మూసి ఉండడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**“రెండు వారాలుగా తిరుగుతున్నాం”**
“హౌసింగ్ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవడానికి గత రెండు వారాలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతు న్నాం. గత శుక్రవారం, శనివారం వచ్చాం. ఈరోజు గ్రీవెన్స్ డే కాబట్టి తప్పకుండా అధికారులు ఉంటారని అనుకుని వచ్చాం. కానీ మళ్లీ అదే పరిస్థితి ఎదురైంది. మా సమస్య ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు”

**“కాళ్లు అరిగిపోయాయి.. పని మాత్రం కాలేదు”**
**చిన్నకన్నలి మహేష్**



“హౌసింగ్ కార్యాలయం చుట్టూ ఎన్ని సార్లు తిరిగామో లెక్క లేదు. ప్రతి సారి కార్యాలయం మూసి ఉంటుంది. అధికారులు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియదు. మా కాళ్లు అరిగిపోయాయి కానీ పని మాత్రం కాలేదు. పేదల సమస్యలను అధికారులు పట్టించుకోవాలి” అని వాపోయారు.

**ప్రజలకు సేవలందించాల్సిన కార్యాలయం.. నిరీక్షణ కేంద్రంగా మారిందా?**
హౌసింగ్ పథకం ద్వారా ఇల్లు పొందాలనే ఆశతో వచ్చే పేదలు, మహిళలు, వృద్ధులు కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వస్తే ప్రభుత్వ సేవల ఉద్దేశమే ప్రశ్నార్థకంగా మారుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన కార్యాలయాలు తాళాలు వేసి కనిపిస్తే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని అంటున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలంటున్న ప్రజలు,**
హౌసింగ్ కార్యాలయ పనితీరుపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. కార్యాలయానికి నిర్దిష్ట సమయాల్లో అధికారులు హాజరై ప్రజల సమస్యలను పరిష్కరించేలా పర్యవేక్షణ పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కనిగిరి వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల సమక్షంలో పలు కుటుంబాలు వైసీపీ లో చేరిక



**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 01**
సిపిఎం పార్టీ పామూరు మరియు సిఎస్పురం మండలం డివిజన్ అధ్యక్షురాలు పాలకొండ రవణమ్మ, మరియు పామూరు మండలం మోపాడు, బొట్లగూడూరు పంచాయతీలకు చెందిన పాలకొండ అరుణమ్మ, దివి ఉమా చౌదరి, దివి లక్ష్మణ్ చౌదరి సోమవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సమక్షంలో సిపిఎం మరియు తెలుగుదేశం పార్టీని వీడి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ పార్టీ కండువా కప్పి వారిని సాధారంగా ఆహ్వానించారు. దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ పార్టీలో సముచిత స్థానం కలిపిస్తామని, కష్టపడి పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఎన్నికల హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ప్రజలను మోసాగించారన్నారు. జగనన్న 2.0లో కార్యకర్తలకే పెద్దపీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మవరపు లక్ష్మీనారాయణ, షేక్ ఖాజా హుస్సేన్,మట్ల కొండలరావు, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై మూగజీవాలు.. ట్రాఫిక్‌కు ఆటంకం
**ప్రమాదాలకు అవకాశం ఉందని ఆందోళన**



**ముత్తుకూరు - స్వర్ణసాగరం**
మండల కేంద్రంలో రోడ్డుపై యథేచ్ఛగా సంచరిస్తున్న పశువులు ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. పశువుల యజమానులు వాటిని రోడ్లపై వదిలివేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో, చీకటి పడిన తర్వాత పశువులు రహదారుల మధ్యలోనే నిలిచి ఉండటంతో ప్రమాదాల భయం నెలకొంది.ఆర్టీసీ బస్టాండ్ మలుపు వద్ద తరచూ పశువులు గుంపులుగా ఉండటంతో వాహనదారులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో ఎప్పటికప్పుడు రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రమాదా లు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం బస్టాండ్ సమీపంలో బస్సు ఢీకొని ఓ కార్మికుడు మృతి చెందిన ఘటనను గుర్తుచేస్తూ, ఇలాంటి పరిస్థితులు మరిన్ని ప్రమాదాలకు దారితీయవచ్చని చెబుతున్నారు.గతంలో పోలీసులు పశువుల యజమానులను పిలిపించి హెచ్చరించినప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. మరోవైపు, దుకాణాల ఎదుట పశువులు నిలిచి ఉండటంతో కొనుగోలుదారులు రావడానికి వెనుకంజ వేస్తున్నారని వ్యాపారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై సంచరిస్తున్న పశువులను నియంత్రించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని వ్యాపారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.


## గుంతలమయంగా ఏపీ జెన్‌కో రహదారి
**ప్రజలకు, ఉద్యోగస్తులకు అవస్థలు**



**ముత్తుకూరు - స్వర్ణసాగరం**
మండల పరిధిలోని ముత్తుకూరు నుండి ఏపీ జెన్‌కో వైపు వెళ్లే రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి ప్రజలకు నరకయాతనగా మారింది. రోజూ వందలాది మంది ఉద్యోగులు, రైతులు, గ్రామస్తులు ఈ రహదారిపై ప్రయాణిస్తుండగా అడుగడుగునా గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై వేసిన తారు పూర్తిగా ఊడిపోవడంతో రాళ్లు బయటకు వచ్చి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకునే క్రమంలో అదుపుతప్పి పడిపోతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని చెబుతున్నారు. ఏపీ జెన్‌కో ప్రాంతానికి ఉద్యోగులు, సరుకు వాహనాలు అధికంగా రాకపోకలు సాగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పలుమార్లు ఫిర్యాదులు చేసినా తాత్కాలిక పూడికపనులతో సరిపెడుతున్నారని, శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గుర్రపు డెక్కతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న వల్లూరు చెరువు

**ముత్తుకూరు - స్వర్ణసాగరం**



మండలంలోని వల్లూరు చెరువు ప్రస్తుతం గుర్రపు డెక్కతో పూర్తిగా కప్పుకుపోయి దయనీయ స్థితికి చేరుకుంది. చెరువంతా ఆక్రమించిన ఈ కలుపు మొక్కల కారణంగా నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోగా, చెరువు అందం కూడా కనుమరుగైంది. నీటి ఉపరితలం మొత్తం పచ్చని పరుపులా మారిపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుర్రపు డెక్క విస్తరణతో చెరువులో ఆక్సిజన్ స్థాయిలు తగ్గి చేపలు, జలచరాల జీవనానికి ముప్పు ఏర్పడుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. చెరువు నీటిని వ్యవసాయ అవసరాలకు వినియోగించే రైతులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండాకాలంలో నీటి ఆవిరి వేగంగా పెరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా, చెరువు శుభ్రతపై సంబంధిత అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి గుర్రపు డెక్క తొలగింపు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే భవిష్యత్తులో చెరువు పూర్తిగా మురుగుకు పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ

**టిడిపి సీనియర్ నేత పలుకూరు ముత్యాలయ్య.**



**స్వర్ణసాగరం (నాయుడుపేట) జూన్ 01**

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణ మున్సిపాలిటీలోని 2వ వార్డు భరత్ నగర్‌లో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు పలుకూరు ముత్యాలయ్య ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వ తాతల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తారీకు ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సూచనలతో భరత్ నగర్‌లో పెన్షన్‌లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆర్థిక భరోసా ఇస్తున్న ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు.

**నాయుడుపేట టిడిపి పట్టణ అధ్యక్షులు 786 షేక్ రఫీ.**



**స్వర్ణసాగరం (నాయుడుపేట) జూన్ 01**

కూటమి ప్రభుత్వం ప్రతినెలా క్రమం తప్పకుండా ఒకటవ తేదీ ఉదయం 6 గంటలకే పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు పేదలకు అవ్వ,తాతలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని తిరుపతి జిల్లా టిడిపి నాయుడుపేట పట్టణ అధ్యక్షులు 786 షేక్ రఫీ అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ,మాజీ పార్లమెంట్ సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఆకుతోట వీధిలో టిడిపి నాయుడుపేట పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపాలిటీ కమిషనర్ షేక్ ఫజులల్లా,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ నానాబాల సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జ్ పొంగూరు నరోత్తమరెడ్డి, టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, యూనిట్ ఇంచార్జ్ అవధానం సుధీర్, వార్డు ఇంచార్జ్ సునీతమ్మ, మాజీ కౌన్సిలర్ షరీఫ్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ

**టిడిపి నేత కాపులూరు చక్రపాణి.**



**స్వర్ణసాగరం (నాయుడుపేట) జూన్ 01.**

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలోని కాపులూరు గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులూరు చక్రపాణి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వ తాతల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తారీకు ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సూచనలతో కాపులూరు లో పెన్షన్‌లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రమేష్ బాబు,అగ్రికల్చర్ అసిస్టెంట్ భావన,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామజిక భద్ద్రత పెన్షన్‌లు పంపిణీ

**టిడిపి బల్లి ముత్యాలయ్య**



**స్వర్ణసాగరం (నాయుడుపేట) జూన్ 01.**

నాయుడుపేట మండలంలోని పెరికలంపాటి కండ్రిగ గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు బల్లి ముత్యాలయ్య ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వ తాతల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తారీకు ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సూచనలతో పెరికలింపాటి కండ్రిగ గ్రామంలో పెన్షన్‌లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ డిజిటల్ ఇంజనీర్ శివ,సర్వేయర్ మాబ్జాన్,టిడిపి నాయకులు బల్లి రమేష్,కార్ణ సుధాకర్,ససివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పేదల కంటిచూపుకు విపిఆర్ నేత్ర సంకల్పం

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**
**కమ్మ పాలెంలో ఎమ్మెల్యేకి ఘన స్వాగతం..**



**కోవూరు, స్వర్ణసాగరం, జూన్ 1:**

పేద ప్రజల కంటి సమస్యలను తీర్చి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే విపిఆర్ నేత్ర సంకల్పమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కొడవలూరు మండలం కమ్మపాళెంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ కంటి వైద్య శిబిరాన్ని ఆమె పరిశీలించారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ ఆధునిక మొబైల్ బస్సుల ద్వారా గ్రామాల్లోనే ఉచితంగా పరీక్షలు చేసి, అరగంటలోపే అక్కడికక్కడే కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరాల విజయవంతానికి విపిఆర్ ఫౌండేషన్ ఛీఫ్ కోఆర్డినేటర్ ఎన్. శంకర్, టెక్నికల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏవిఎస్ కృష్ణప్రసాద్ పర్యవేక్షణలో వైద్య సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఇప్పటికే ఉదయగిరి నియోజకవర్గంలో 47,434 మందికి పరీక్షలు చేసి, 26,434 మందికి అద్దాలు అందజేశామని వివరించారు. అలాగే విడవలూరు మండలంలోని 15 పంచాయతీలలో 7,273 మందికి పరీక్షలు నిర్వహించి, 4,759 మందికి కళ్లద్దాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కొడవలూరు మండలంలో ఇప్పటివరకు 11 పంచాయతీలలో 3,022 మందికి పరీక్షలు పూర్తి చేసి, రెండు వేల మందికి పైగా అద్దాలు ఇచ్చామన్నారు. మొత్తం మీద కోవూరు నియోజకవర్గంలోని 26 పంచాయతీలలో ఇప్పటివరకు 10,295 మందికి కంటి పరీక్షలు చేసి, 6,760 మందికి అద్దాలు పంపిణీ చేశామని వెల్లడించారు. నెల్లూరు వంటి నగరాలకు వెళ్లే పనిలేకుండా, పేదలకు ఆర్థిక భారం తగ్గించడమే ఈ శిబిరాల ముఖ్య ఉద్దేశమని, పార్టీలకు అతీతంగా ఈ ఉచిత సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యేకి బెల్లం వెంకయ్య నాయుడు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బెల్లం వెంకట నగేశ్ బాబు, కె. కిశోర్ నాయుడు, బోయపాటి తులసీరమణ, నాపా రమేష్, నాపా బాలకృష్ణ, పొందుర్తి నాగేశ్వరరావు, నాపా కరుణాకర్, నాపా మల్లికార్జున, అమరయ్య, , కొమ్మి శేషమ్మ, స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**మనుబోలులో అంగరంగ వైభవంగా**

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



**మనుబోలు, స్వర్ణసాగరం:**

మనుబోలు సమీపంలోని చెర్లోపల్లి గేటు వద్ద వెలసి ఉన్న శ్రీ విశ్వనాథ స్వామి సన్నిధిలో, అధిక జ్యేష్ఠ పౌర్ణమి శనివారం పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేద పండితులు, అర్చకులు శ్రీనివాసులు, నారాయణ పవన్ కుమార్ దీక్షితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి కళ్యాణ ఘట్టాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు తరలివచ్చిన వేలాదిమంది భక్తుల 'గోవింద నామస్మరణ'తో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. ఈ కళ్యాణ మహోత్సవంలో పాశం నాగరాజు – లావణ్య, చండూరు సురేష్ – సింధు చండూరు నరేష్ – స్వాతి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి కావడానికి ముంగర విజయభాస్కర్ రెడ్డి, గుండుబోయిన వెంకయ్య యాదవ్, మేకల యోగేశ్వరరావు, గుండుబోయిన వెంకటేశ్వర్లు తదితరులు విశేష కృషి చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికీ భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో స్థానిక భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నిరుపేదలకు కొండంత అండ

**పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి**



**కోట స్వర్ణసాగరం జూన్ 1**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తుంది అని తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. కోట మండలం గూడలి పంచాయతీ పరిధిలోని ప్రకాశం కాలనీలో నివాసం ఉంటున్న తేరూరు రాంబాబు అనే వ్యక్తికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ప్రభుత్వం అందిస్తున్నది. అయితే రాంబాబు అనారోగ్యంతో మరణించారు. అయితే కొంతకాలం క్రితం తేరూరు రాంబాబు మరణించడంతో అతని భార్య జయంతి నిస్సహాయురాలుగా మారింది. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి ఆ నిరుపేదరాలు జయంతి బాధను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కు తెలియజేసి తన భర్త చనిపోయిన కారణంగా ఆయనకు వస్తున్న పెన్షన్ను అతని భార్య జయంతికి వచ్చేలా చూడాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ జయంతికి పెన్షన్ మంజూరు చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం టీడీపీ నాయకులు పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి చేతుల మీదుగా జయంతికి స్పౌజ్ పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా తేరూరు జయంతి మాట్లాడుతూ తన భర్త చనిపోయిన తర్వాత ఆయనకు వస్తున్న పెన్షన్ను తమకు మంజూరు చేయించిన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్‌కి అందుకు సహకరించిన స్థానిక టిడిపి నాయకులు పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు. జీవితాంతం ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు వెంకటకృష్ణారెడ్డికి రుణపడి ఉంటాను అని ఆమె ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో సాలూరు గోపాలయ్య,కోట ధనంజయ, డిజిటల్ అసిస్టెంట్ నారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ ప్రగతికి 'గతి శక్తి'

**మౌలిక వసతుల్లో సరికొత్త అధ్యాయం - ఏఎంసీ డైరెక్టర్ బోలా శీను**



**మనుబోలు స్వర్ణసాగరం:**

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం మౌలిక సదుపాయాల కల్పనలో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని ఏఎంసీ డైరెక్టర్ బోలా శీను కొనియాడారు. గత 12 ఏళ్లుగా దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు దేశ భవిష్యత్తును మార్చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోలా శీను మాట్లాడుతూ, 'పీఎం గతి శక్తి' పథకం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. "గతంలో నెలల తరబడి పెండింగ్‌లో ఉండే ప్రాజెక్టులకు ఈ పథకం ద్వారా వేగవంతమైన అనుమతులు లభిస్తున్నాయి. ఇది దేశంలో పారిశ్రామిక, రవాణా రంగాలకు గొప్ప ఊతాన్నిస్తోంది" అని ఆయన వివరించారు. దేశం సాధిస్తున్న ప్రగతికి నిదర్శనంగా ఆయన పలు గణాంకాలను గుర్తుచేశారు జాతీయ రహదారుల నిర్మాణం రోజుకు 34 కిలోమీటర్ల వేగంతో అత్యంత వేగంగా సాగుతోంది. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన 'వందే భారత్' రైళ్లు భారతీయ రైల్వే ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాయి. గతంతో పోలిస్తే విమానాశ్రయాల సంఖ్య రెట్టింపు అయ్యింది. ఓడరేవుల సామర్థ్యాన్ని పెంచడం ద్వారా వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకున్నాయి."ప్రధాని మోదీ గారి విజన్, దూరదృష్టి కారణంగానే నేడు భారత్ అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది. ఆధునిక భారతావని నిర్మాణం ప్రతి పౌరుడి గర్వించదగ్గ విషయం," అని బోలా శీను వ్యాఖ్యానించారు. దేశాభివృద్ధి పట్ల తన నిబద్ధతను తెలియజేస్తూ, ఆయన తన ప్రసంగాన్ని "జైహింద్.. జై భారత్.. భారత్ మాతాకీ జై" అనే నినాదాలతో ముగించారు.

## అదుపుతప్పి గోడను ఢీకొన్న అపాచి కార్మికుల బస్సు

**తృటిలో తప్పిన పెను ప్రమాదం,డ్రైవర్ మృతి,**





**స్వర్ణసాగరం, తడ/సూళ్లూరుపేట జూన్ 01 :**

తడ మండలం మాంబట్టు సెజ్లోలోని అపాచి పరిశ్రమకు చెందిన కార్మికుల బస్సు అదుపు తప్పి గోడను ఢీకొన్న ఘటనలో బస్సు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా,పెను ప్రమాదం తప్పిందని కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సోమవారం సాయంత్రం అపాచీ పరిశ్రమలో విధులు ముగించుకున కార్మికులను పరిశ్రమ నుంచి తమ స్వగ్రామాలకు తరలించే క్రమంలో తడ మండలం మంబట్టు సెజ్‌లో బస్సు అదుపు తప్పి బలంగా గోడను ఢీకొన్న ఘటన వెలుగు చూసింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ పెనిమిటిపాడు ఇసుకపాలెం గ్రామానికి చెందిన ప్రసాద్ (50) బలమైన గాయాలయి డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా బస్సులోని కార్మికులంతా స్వల్ప గాయాలతో సురక్షితంగా బయట పడడంతో స్థానికులు అంతా ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న తడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి ప్రాథమిక వివరాలు తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉందని ఎస్ఐ కొండప్ప నాయుడు తెలిపారు.

## నేలకొరిగిన దిక్సూచి... దారి తప్పుతున్న వాహనదారులు




**స్వర్ణసాగరం, తొట్టంబేడు**

శ్రీకాళహస్తి--పిచ్చాటూరు ప్రధాన రహదారిపై కొత్తకండ్రిగ సమీపంలో కాళంగి, పిచ్చాటూరు మార్గాలను సూచించే దిక్సూచి బోర్డు బలమైన గాలులకు నేలకొరిగి వారం రోజులు గడిచినా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఈ సూచిక బోర్డు ద్వారా బయటి ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులు కాళంగి, పిచ్చాటూరు గ్రామాలకు వెళ్లే మార్గాలను సులభంగా గుర్తించేవారు. ప్రస్తుతం బోర్డు నేలపై పడివుండటంతో కొత్తగా వచ్చే ప్రయాణికులు దారి తెలియక అయోమయానికి గురవుతున్నారు. ఫలితంగా కొందరు వాహనదారులు సరైన మార్గం తెలియక దాదాపు ఐదు కిలోమీటర్ల వరకు ముందుకు వెళ్లి, తిరిగి వెనక్కి వచ్చి గమ్యస్థానానికి చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రధాన రహదారిపై ఉన్న కీలక సూచిక బోర్డు దెబ్బతిన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నేలకొరిగిన దిక్సూచి బోర్డును వెంటనే పునరుద్ధరించాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.